పదేళ్లు ఎట్లుండే.. ఇప్పుడెట్లుందో గుర్తించాలి

అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ■ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పెద్దవంగర(తొర్రూరు), ఏప్రిల్ 30: అబద్ధపు ప్రచారంతో కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిందని, పదేళ్లు ఎట్లుండే.. ఇప్పుడెట్లుందో ప్రజలు గుర్తించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వెలికట్ట శివారులోని శ్రీనివాస గార్డెన్స్‌లో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ యూత్, సోషల్ మీడియా, విద్యార్థి విభాగం విస్తృతస్థాయి సమావేశం బీఆర్ఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఆ పార్టీని సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని, కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను పోగొట్టుకున్నామనే బాధ, వరంగల్ ప్రజలు కడియం శ్రీహరిపై కోపంతో ఉన్నారని తెలిపారు. కడియం శ్రీహరికి రాజకీయం గా గుర్తింపు ఇచ్చింది తానేనని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి తండాలో సౌకర్యాలు కల్పించామని, గిరిజనుల వద్దకే పాలన తీసుకెళ్లిన గొప్ప మహనీయుడు కేసీఆర్ అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఫెయిలైందన్నారు. తొర్రూరు ఎంపీ పీ అంజయ్య, జడ్పీటీసీలు మంగళపల్లి శ్రీనివాస్, పుస్కూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు సోమేశ్వర్‌రావు, సుందర్‌రాంరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ నాయకులు రాజు, గోపి, భరత్‌గౌడ్, అష్రాఫ్, అనిల్, సతీశ్, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సీతారాములు, ఐలయ్య, దయాకర్, నవీన్, సునీల్‌రెడ్డి, విజయ్‌పాల్, హరీశ్‌యాదవ్, రామ్మూర్తి, వేణు, వెంకటేశ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

ఎన్నికల ఖర్చును నమోదు చేయాలి

మహబూబాబాద్, ఏప్రిల్ 30 : ఎన్నికల్లో పోటీ పడే అభ్యర్థులు కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే ఖర్చులు నమోదు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రజిత్ రాజ్, వ్యయ పరిశీలకుడు ఉమాకాంత దృపాటి, పోలీస్ అబ్జర్వర్ చరణ్‌జిత్‌సింగ్‌తో కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ప్రతినిధులతో కలిసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అభ్యర్థులు రూ.95లక్షలకు మించి ఖర్చు చేయొద్దన్నారు. ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, కేంద్ర బలగాలతో కలిసి చెక్‌పోస్టులను తనిఖీ చేయాలన్నారు. సర్టిఫికేషన్ అనుమతులను నిర్ధారిత సమయంలో పొందాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి ఖర్చును రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సవ్ టొప్పో, ఎం.డేవిడ్, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్‌కుమార్ పాల్గొన్నారు.

కార్యకర్త చెంప చెల్లుమనిపించిన ఎమ్మెల్యే

దంతాలపల్లి, ఏప్రిల్ 30: మండలంలోని వేములపల్లిలో మంగళవారం ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రూనాయక్ పర్యటించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలోని కూడలిలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. గ్రామంలోని సమస్యలు చెప్పేందుకు వేదిక వద్దకు వచ్చిన కాంగ్రెస్ కార్యకర్త గుమ్మడవెల్లి శ్రీకాంత్.. మీరు గ్రామానికి వచ్చే సమాచారం గ్రామ అధ్యక్షుడు మాకు చెప్పడం లేదు సార్ అనడంతో కూర్చో తర్వాత మాట్లాడుదాం.. అంటూ ఎమ్మెల్యే సముదాయించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మీ గెలుపు కోసం ఎంతో పనిచేసిన మాకు కనీసం సమాచారం ఇవ్వడం లేదని శ్రీకాంత్ ఎమ్మెల్యేను పదే పదే అడగ్గా అక్కడే ఉన్న గ్రామ అధ్యక్షుడికి శ్రీకాంత్‌కు మధ్య గొడవ జరిగింది. దీంతో అసహనం చెందిన ఎమ్మెల్యే 'మీ మధ్య పర్సనల్ గొడవ ఉంటే మీరు మీరు చూసుకోండి.. తాగొచ్చి ఇక్కడ గొడవ చేస్తే పండ్లు రాలుతాయి. తమాషా చేస్తున్నావా'? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా వినకుండా శ్రీకాంత్ మీరు వచ్చే సమాచారం మాకెందుకు ఇవ్వరు? అనడం తీవ్ర ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే అందరూ చూస్తుండగానే అతడి చెంపపై చెల్లుమని పించాడు. దీంతో అక్కడున్న కార్యకర్తలు నిశ్చేష్టులైపోయారు. సమావేశం అనంతరం శ్రీకాంత్‌ను ఎమ్మెల్యే తన కారులో కూర్చోబెట్టుకొని నచ్చచెప్పే ప్రయత్నం చేశాడు.

వేములపల్లిలో కాంగ్రెస్ కార్యకర్త శ్రీకాంత్‌తో వాగ్వాదం చేస్తున్న ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్

నీరు లేక ఎండిన వరిని మేస్తున్న పశువులు

నీరు లేక ఎండిపోయి రాళ్లు తేలిన పాకాల ఏరు

ఏరు ఎండి.. పైరు మాడి..

- చుక్క నీరు లేక రాళ్లు తేలిన పాకాల ఏరు
- ఎండుతున్న పొలాలను చూసి రైతుల కన్నీళ్లు

బయ్యారం, ఏప్రిల్ 30 : ఈ ఏడాది పాకాల ఏరు కింద పంటలు సాగు చేసిన రైతులకు కన్నీళ్లే మిగిలాయి. పదేళ్లుగా ఏనాడు ఎండని ఏరు పాలకుల నిర్లక్ష్యంతో ఈ ఏడాది పూర్తిగా ఎండిపోయింది. రాళ్లు రప్పలు తేలి ఏడారిని తలపిస్తున్నది. ఎంతో ఆశతో పంటలు సాగు చేసిన రైతులకు నిరాశే దక్కింది. బయ్యారం మండలంలోని జగ్గుతండా, బంజారతండా, సర్సాతండా, వెంకట్రాంపురం, చొక్లతండా, పద్యాతండా, గొల్లగూడెం, జనార్దనపురం గ్రామాల రైతులు ఏటా పాకాల ఏరులోని నీటి ఆధారంగా సుమారు 1500 ఎకరాలకు పైగా యాసంగిలో వివిధ పంటలు సాగు చేస్తుంటారు. ఈ ఏడు నీటి ఇబ్బంది ఉంటుందని గుర్తించిన కొందరు పంటలు వేయలేదు. నీళ్లు వస్తాయనే ఆశతో కొందరు రైతులు సుమారు 700 ఎకరాల వరకు పంటలు వేయగా, ఎక్కువ శాతం వరి పంట వేశారు. కొందరు బావుల్లోని నీటి ద్వారా, మరికొందరు ఏరులో ఉన్న కొద్ది పాటి నీటిని మోటర్లతో పారించుకొని రెండు నెలలకు పైగా పంటలు కాపాడుకుంటూ వచ్చారు. కానీ, ఎండల తీవ్రత పెరగడంతో ఏరులోని నీరు పూర్తిగా అడుగంటి రాళ్లు, రప్పలు తేలడంతో రైతులకు సాగు నీటి కష్టాలు మొదలయ్యాయి. పాలకులు స్పందించి నీళ్లు వదులుతారని భావించినా రైతులకు నిరాశే మిగిలింది. పంట పొలాలు నెర్రలుబారుతున్నాయి. చేతికొచ్చే దశలో పంటలు ఎండిపోతుండడంతో రైతులు ఆవేదన చెం దుతున్నారు. ఎండిన పొలాలను పశువుల మేతకు వదులుతున్నారు.

కన్నీళ్లే మిగిలినయి..

నీరందక పంట మొత్తం ఎండిపోయింది. పదేళ్లుగా చూడని కరువును ఇప్పుడు చూస్తున్నాం. వరి సాగుకు ఎప్పుడూ ఇంత ఇబ్బంది రాలేదు. రెండు పంటలు మంచిగా పండించుకొనేటోళ్లం. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడు కూడా పాకాల ఏటిలో నీళ్లు ఉంటాయనుకున్నం. కానీ, చుక్క నీళ్లు లేకుండా ఎండిపోయింది. రాళ్లు, రప్పలు తేలినయి. వరి సాగు కోసం రూ.50 వేలు పెట్టుబడి పెట్టిన. రెండు నెలలు కాపాడుకున్న. నీళ్లు లేక ఇప్పుడు వరి మొత్తం ఎండిపోయింది. తెచ్చిన అప్పు ఎలా తీర్చాలో అర్థం కావడం లేదు.

గుగులోత్ దేవి, రైతు, జగ్గుతండా, బయ్యారం

ఎవరూ పట్టించుకుంటలేరు..

సాగు నీళ్లు లేక పంటలు ఎండుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. పాకాల ఏటిలో నీటి ఆధారంగా ప్రతి ఏటా ఆయకట్టు రైతులం రెండు పంటలు పండిచేవాళ్లం. ఈ ఏడాది నీటి ఎద్దడి ఉంటుందని గ్రహించిన కొందరు పంటలు వేయలేదు. ఎలాగైనా నీళ్లొస్తాయనే ఆశతో నాతో పాటు మరికొందరు వరి పంట వేశాం. ఏరులో కొద్దిపాటు నీటితో పంటను కొంతకాలం కాపాడుకున్నం. ఇప్పుడు ఏరు మొత్తం ఎండిపోయింది. పంటలు కూడా ఎండుతున్నయి. చేసేదేమీ లేక గొడ్డు గోదకు పంటను వదిలినం.

జీ లింబా, రైతు, జగ్గుతండా, బయ్యారం

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కురవి, ఏప్రిల్ 30: మానుకోట బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో చింతపల్లి రేకులతండా కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని, పదేళ్లు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు లాలయ్య, బజ్జూరి పిచ్చిరెడ్డి, దొంగలి నర్సయ్య, రమేశ్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

మహబూబాబాద్, ఏప్రిల్ 30: ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి జినుగు మరియన్న సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో స్వీప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఓటర్ సెల్ఫీ జోన్ వద్ద ట్రాన్స్‌జెండర్‌లతో ఓటు హక్కు, వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని సూచించారు. నూతనంగా ఓటు నమోదు చేయించుకున్న బీ.అహల్య, డీ.మానస ఓటర్ సెల్ఫీ జోన్ వద్ద సెల్ఫీ దిగారు. మాలోత్ అను, బట్టు వర్ష, గుగులోత్ పద్మ, దరావత్ స్వప్న, గుగులోత్ వాహిని, బాదావత్ తాప్సి, బానోత్ ధరణి, కే.హారతి, వాంకుడోత్ శాంతి పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీ పరిశీలన

నర్సింహులపేట, ఏప్రిల్ 30: మండలంలోని పడమటిగూడెం, గోపతండా గ్రామ పంచాయతీ పరిధిలో బీఎల్‌వోలు ఓటర్లకు చేస్తున్న ఓటర్ స్లిప్పుల పంపిణీని మంగళవారం తహసీల్దార్ సీహెచ్.నాగరాజు పరిశీలించారు. ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దన్నారు. ఆర్ఐ సైదులు, బీఎల్‌వోలు ఉన్నారు.

ఎన్నికల కోడ్ తర్వాత రుణమాఫీ

దంతాలపల్లి, ఏప్రిల్ 30: పార్లమెంట్, స్థానికసంస్థల ఎన్నికల కోడ్ ముగిశాక రైతులకు రుణమాఫీ చేయనున్నట్లు డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్‌నాయక్ అన్నారు. మంగళవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే ముఖ్యకార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరామ మందిరం పేరుతో ఓట్లు అడుతున్న బీజేపీని ప్రజలు ఆదరించబోరన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. మండల అధ్యక్షుడు గుగులోత్ భట్టునాయక్, లింగరెడ్డి, గురుపాల్‌రెడ్డి, సతీష్, యాకన్న, రవీందర్, సంపెట రాము, నవీన్‌రెడ్డి, బాలాజీ, తండ రాములు, గీర్వాణి, రాంరెడ్డి పాల్గొన్నారు.

ఇసుక వేలంలో మాయాజాలం

చిన్నగూడూరు, ఏప్రిల్ 30: మండలంలోని ఉగ్గంపల్లిలో ఇసుక వేలంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. గ్రామంలో ఇటీవల రెవెన్యూ అధికారులు ఇసుక డంపును సీజ్ చేయగా మంగళవారం ఆర్ఐ వెంకన్న, డీటీ శ్రీనివాస్ సమక్షంలో వేలం వేశారు. స్థానికుడు ట్రిప్పుకు సుమారు రూ.1230 చొప్పున 18ట్రిప్పుల ఇసుక డంపును దక్కించుకున్నాడు. అయితే గ్రామానికి చెందిన కొందరు తమకు సమాచారం ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు వేలం వేశారని, వేలాన్ని రద్దు చేయాలంటూ తహసీల్దార్ మహబూబ్‌అలీకి వినతిపత్రం అందించారు. వేలంపాట రద్దు చేయొద్దని దక్కించుకున్న వ్యక్తి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. కాగా, ఎక్కువగా ఉన్న ఇసుక డంప్‌ను రెవెన్యూ అధికారి తక్కువగా చూపి ఒక్కరిద్దరితో వేలం పాట నిర్వహించారని స్థానికులు చర్చించుకుంటున్నారు. తహసీల్దార్‌ను వివరణ కోరగా ఉన్నతాధికారులకు తెలియజేసి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు.

రోడ్‌షోను విజయవంతం చేయాలి

బయ్యారం, ఏప్రిల్ 30: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలని మహబూబాబాద్ లోక్‌సభ అభ్యర్థి మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్, మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్, జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కోదండరామస్వామి కల్యాణ మండపంలో మంగళవారం ముఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. మహబూబాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి కవిత గెలుపును కాంక్షిస్తూ బుధవారం మహబూబాబాద్ పట్టణంలో జరిగే రోడ్ షోకు కేసీఆర్ వస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌కు ప్రజల్లో గుండెల్లో సుస్థిర స్థానం ఉందన్నారు. మండల అధ్యక్షుడు తాత గణేశ్, సత్యనారాయణ, ఐలయ్య, లక్ష్మణ్, మురళి, సంపత్, ఆర్‌వీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కోమటిపల్లిలో సన్నాహక సమావేశం

ఇనుగుర్తి: మండలంలోని కోమటిపల్లి, పాతతండా, తార్‌సింగ్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం కోమటిపల్లిలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. మహబూబాబాద్‌లో బుధవారం సాయంత్రం జరిగే కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలని కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న కోరారు. మాజీ సర్పంచ్‌లు నీలం యాకయ్య, సపావట్ శంకర్‌నాయక్, పార్టీ గ్రామ అధ్యక్షులు చిర్రగోని యాకమూర్తి, ఇస్లావత్ శ్రీధర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ యాకమూర్తి పాల్గొన్నారు.

ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కవిత

'బీజేపీకి ఓటమి భయం పట్టుకుంది'

నెల్లికుదురు, ఏప్రిల్ 30: కేంద్రంలో బీజేపీకి ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఈడీ దాడులు చేయిస్తున్నదని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. మండల కేంద్రంతో పాటు శ్రీరామగిరి, మదనతుర్తి, మునిగలవీడు గ్రామాల్లో ఉపాధి పనులను మంగళవారం సీపీఐ బృందం సందర్శించి పరిశీలించారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రం ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చేందుకు కుట్ర పన్నుతోందన్నారు. ఉపాధి కూలీలకు ఉపాధి పనుల వద్ద ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడంలేదన్నారు. కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజూ రూ.600కూలీ చెల్లించాలని, పనిదినాల సంఖ్య 200కు పెంచాలని, ప్రమాదవబీమా సౌకర్యాన్ని కల్పించాలని, ఉపాధి చట్టాన్ని వ్యవసాయ పనులకు అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు వరిపల్లి వెంకన్న, తూటి వెంకట్‌రెడ్డి, చిర్ర సత్యనారాయణ, గారె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసులో ఐదేళ్లు జైలు

డోర్నకల్, ఏప్రిల్ 30: పోక్సో కేసులో నిందితుడికి ఐదేళ్లు జైలు, రూ.10వేలు జరిమానా విధించారు. వివరాలిలా ఉన్నాయి. గతంలో డోర్నకల్ ఎస్సీ, బీసీ కాలనీ చెందిన టీ.రమేశ్‌పై బాధితురాలు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. మంగళవారం మహబూబాబాద్ కోర్టులో జడ్జి చంద్రశేఖరప్రసాద్ తీర్పునిచ్చారు. నిందితుడు రమేశ్‌కు ఐదేళ్లు జైలు శిక్ష, రూ.10వేలు జరిమానా విధించారు.

జడ్పీ సీఈవో రమాదేవికి ఘన సన్మానం

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 30 : పట్టణంలోని వీఆర్ఎన్ ఫంక్షన్ హాల్‌లో జడ్పీ సీఈవో రమాదేవి ఉద్యోగ విరమణ కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడారు. జిల్లా ఉద్యోగులు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. జిల్లా పంచాయతీరాజ్ అధికారులు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో వాగ్వాదం

డోర్నకల్, ఏప్రిల్ 30: కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ పట్టణ నాయకులు మంగళవారం వాగ్వాదానికి దిగారు. కాంగ్రెస్ పార్టీలో హమాలీల చేరిక డోర్నకల్ పట్టణంలోని అశోక్ భవన్‌లో ఏర్పాటు చేయగా, కొందరు కొత్తగా పార్టీలో చేరినవారు ఏకపక్షంగా చేస్తున్నారని, ఆ పార్టీలోని పాత నాయకులు కొద్దిసేపు తమకు చెప్పకుండా చేర్చుకోవడంపై ప్రశ్నించారు. కొందరు కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరి పెత్తనం చెలాయిస్తున్నారని వాపోయారు.

రైతుకు పాము కాటు

డోర్నకల్ , ఏప్రిల్ 30: గన్యాతండాకు చెందిన రైతు బొడ ఇస్రా చేను వద్దకు వెళ్లి వస్తుండగా పాముకాటుకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. పీహెచ్‌సీ ప్రథమ చికిత్స తర్వాత 108 వాహనంలో ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **POLALA SRUJANA, W/o. POLALA MANORANJAN,** R/o. H.No. 1-7-1229, Road No.3, Advocates Colony, Hanamkonda-506001, T.S. Have Changed My Surname to **KOTA SRUJANA** and solemnly declare.
NTW-00

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

'పది'లో సర్కారు విద్యార్థుల ప్రతిభ

- 94.6 ఉత్తీర్ణత శాతం నమోదు
- రాష్ట్రంలో జిల్లాకు 12వ స్థానం
- పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 36 మంది విద్యార్థులకు 10 జీపీఏలు
- 72 పాఠశాలల్లో 100 శాతం పాస్

లక్ష్మి 10/10 | కీర్తన | శ్రేయ | నందిని

కృష్ణకౌశిక్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 30 : పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. టెన్త్ పరీక్షల ఫలితాలు మంగళవారం విడుదల కాగా రాష్ట్రంలో జిల్లా 12వ స్థానంలో నిలిచింది. జిల్లాలో 8,178 మంది పరీక్షలు రాయగా 7,738 మంది (94.6 శాతం) ఉత్తీర్ణులయ్యారు. బాలుర కంటే బాలికలే ఎక్కువ మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 4,262కిగాను 3,998 మంది (93.81శాతం), బాలికలు 3,916 మందికిగాను 3,740 (95.5శాతం) మంది ఉత్తీర్ణత సాధించారు. కాగా, జిల్లాలోని 72 ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. అందులో 36మంది అత్యుత్తమ ప్రతిభను కనబరిచి 10జీపీఏ పొందారు. జిల్లాలోని ఆదర్శ పాఠశాలలు, బీసీ వెల్ఫేర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా మైనార్టీస్, గిరిజన ఆశ్రమ పాఠశాల, సోషల్ వెల్ఫేర్‌లో చదివిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అనంతరంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణులు కాగా, అందులో ఐదుగురు 10, ముగ్గురికి 9.8, నలుగురికి 9.7, ఐదుగురికి 9.5, 40మందికి 9 జీపీఏలు వచ్చినట్లు ప్రిన్సిపాల్ అమరావతి తెలిపారు. వి.లక్ష్మి, పి.కీర్తన, కే.శ్రేయ, టీ.నందిని, సీహెచ్.కృష్ణ కౌషిక్ 10 జీపీఏ సాధించారు.

మేఘనను అభినందిస్తున్న ఉపాధ్యాయినీలు

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో పదోతరగతి ఫలితాల్లో 95శాతం మంది విద్యార్థినులు ఉత్తీర్ణులైనట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బి.భాగ్యం తెలిపారు. కొనుకటి మేఘన 10, మధుశ్రీ, అమూల్య, శృతి 9.7 జీపీఏ సాధించారని వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు.

కృష్ణవేణి, 9.8 | హేమంత్, 9.8

డోర్నకల్ : మండలంలోని చిల్కోడు మోడల్ స్కూల్ విద్యార్థిని కృష్ణవేణి 9.8, హేమంత్ 9.8, శారణ్య 9.7, గాయత్రి 9.5 జీపీఏ సాధించారు. డోర్నకల్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మిన్ని అపీయా అంజుం 9.3, తేజశ్వని 9, ముల్కలపల్లి జడ్పీహెచ్ఎస్‌లో లోకేశ్ 9, వీరభద్రం 8.8, లావణ్య 8.8 పెరుమాండ్ల సంకీస జడ్పీహెచ్ఎస్ గుగులోత్ సానియా 9.2, సంగీత 8.8, కన్నెగుండ్ల జడ్పీహెచ్ఎస్ అక్షిత 9.2, సృతి 9.2, అన్వేశ్ 9 చిల్కోడు జడ్పీహెచ్ఎస్ వైశావి 8.3, మనీశా 8.2, కేజీబీవీ వైవాలి 9.2, పావని 8.8, సుస్మిత 8.8 జీపీఏ సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు అభినందించారు.

కురవి : మండలంలోని రాజోలు జడ్పీఎస్ఎస్ స్రవంతి 9.3, కురవి జడ్పీఎస్ఎస్ నక్షత్ర 9, నేరడ జడ్పీ హర్షిత 9.5, కాంపెల్లి జడ్పీహెచ్ఎస్ఎస్ లకావత్ ఈశ్వర్ 8.7, మోదుగులగూడెం జడ్పీహెచ్ఎస్ నితిన్ 9.5, బలపాల జడ్పీహెచ్ఎస్ హేమాక్షి 8.2, గుండ్రాతిమడుగు జడ్పీహెచ్ఎస్ రాంచరణ్ 8.5, కొత్తూరు సీ జడ్పీహెచ్ఎస్ నవ్య 9.2, చింతపల్లి జడ్పీహెచ్ఎస్ వేణు 8.3, సీరోలు జడ్పీ నస్రీన్ 8.5, కేజీబీవీ అక్షయ 9, టీఎస్ మోడల్ స్కూల్ నెరడ షేక్ అమ్రీన్ 9.8జీపీఏ సాధించారు.

అంజలి10/10 | శ్రీకర్ | శివకుమార్ | యామిని

కేసముద్రం : మండల కేంద్రంలోని టీటీడబ్ల్యూఆర్ఎస్‌లో 82 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 82 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, అంజలి 10 జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ స్వప్న తెలిపారు.

అరవింద | జీ ధనుశ్రీ | ఎం విద్యశ్రీ | ఏ కావేరి

నర్సింహులపేట : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 288మంది పరీక్షలు రాయగా 274 మంది ఉత్తీర్ణత సాధించారు. 14 మంది ఫేల్ అయ్యారు. నర్సింహులపేట మోడల్ స్కూల్‌లో అరవింద, జీ.ధనుశ్రీ, ఎం.విద్యశ్రీ 9జీపీఏ సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 73 మందికి 68 మంది, మోడల్ స్కూల్‌లో 90 మందికి 88 మంది ఉత్తీర్ణత, కేజీబీవీలో 25మంది పరీక్ష రాయగా, 24 మంది ఉత్తీర్ణత సాధించారు. కావేరి 8.8 జీపీఏ సాధించింది. పెద్దనాగారం ఉన్నత పాఠశాలలో 24 మంది పరీక్షలు రాయగా 24మంది ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులను హెచ్ఎం, పిన్సిపాల్ ఆనందబాబు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

శృతి, 9.7

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థిని కంచనపల్లి శృతి 9.7 జీపీఏ సాధించింది. మండల కేంద్రంలోని